ప్రజాశక్తి
శుక్రవారం 20 అక్టోబర్ 2023
5
అల్లూరి సీతారామరాజు




పిచ్చి కుక్కల దాడితో ఇద్దరికి గాయాలు



చికిత్స పొందుతున్న బాధితులు

ప్రజాశక్తి- పెదబయలు రూరల్: మండల కేంద్రంలో పిచ్చి కుక్కలు దాడి చేయడంతో గురువారం ఇద్దరు గాయపడ్డారు. రోడ్డుపై వెళుతున్న కిముడి లక్ష్మి, గడుతురి చిరంజీవిలపై పిచ్చికుక్కలు కరవడంతో చేతి భాగాలలో తీవ్రమైన గాయాలు అయ్యాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇదిలా ఉండగా ఈనెల 18న పిచ్చి కుక్కలు నలుగురిని గాయపరిచాయి. పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని. పిచ్చికుక్కల బారి నుండి కాపాడాలని వినియోగ దారుల సంఘం అధ్యక్షుడు కూడా కృష్ణబాబు, జంబు దేవరాజు, కీముడూ సంజీవి బాబు, కూడా నర్సింగరావు, తదితరులు కోరారు.



మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పలనర్స


పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని..

యుటిఎఫ్ నిరవధిక నిరాహార దీక్ష

ప్రజాశక్తి-పాడేరు: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గురువారం పాడేరులో అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద యుటిఎఫ్ ఏర్పాటు చేసిన శిబిరంలో ఈ నిరవధిక దీక్షలను జిల్లా సహ అధ్యక్షులు సి.హెచ్. నాగేశ్వరరావు ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.విల్సన్ బాబు, వి.మహేశ్వరరావు, కె.రఘునాధ్ ,పి.దేముడు ఈ నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా నిరాహార దీక్షను ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు యుటిఎఫ్ సుదీర్ఘ కాలంగా పోరాటం సాగిస్తున్నా ప్రభుత్వం మొండి వైఖరి అవలంభించడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నీ ముక్తకంఠంతో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం సిపిఎస్ రద్దు కోసం పోరాటాలు సాగిస్తున్నారన్నారు. పాత పెన్షన్ సాధన కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ దీక్షా శిబిరాన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అప్పలనర్స, సిపిఎస్ ఇఎ. జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు, కార్యదర్శి ఎస్.లోహిత్ సందర్శించి దీక్షలకు తమ సంఘీభావం ప్రకటించారు. పాత పెన్షన్‌ను తక్షమణమే పునరుద్ధరించాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కె.ఆంద్రేయా, విశ్వరాజు, ఎం.బాబురావు, జె.సత్యనారాయణ, ఎస్.కన్నయ్య, జి.ప్రసాద్, బి. కమల కుమారి, సీసా గోపి, ఎస్.కర్రిబాబు, ఎస్.బాలకృష్ణ,యం.రామకృష్ణ, జి.సతీష్, యం.మోహన్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చేదోడు నిధుల విడుదల

- జిల్లాలో3,839 మందికి లబ్ధి
-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి -పాడేరు: జగననన్న చేదోడు పథకం నాయీ బ్రాహ్మణులకు, రజకులకు, ధర్జీలకు ఎంతో ఉపయుక్తమని, వారు ఆర్థికంగా ఎదగాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న చేదోడు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. గురువారం కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరులో ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించిన నాల్గవ విడత జగనన్న చేయూత కార్యక్రమంలో భాగంగా పాడేరు కలక్టరేట్ సమావేశ మందిరం నుండి కలెక్టర్, బిసి కార్పోరేషన్ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిసి సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, వాటి ఫలాలు అర్హులందరూ పొందాలని కోరారు. నాయీ బ్రాహ్మణులు, రజకులు, ధర్జీలకు ప్రతి ఏటా రూ. పది వేల చొప్పున ఆర్థిక సహాయం అందించటం గొప్ప విషయమని, ఇప్పటి వరకు నాలుగు విడతలలో రూ 40 వేలు అందించారని తెలిపారు.జిల్లాలో ఈ ఏడాది నాల్గవ విడత కింద 3,839 మంది లబ్ధిదారులకు పది వేల రూపాయలు చొప్పున రూ.3,83,90,000లు చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందచేసారు. నాలుగేళ్ళలో 9,859 మంది లబ్ధిదా రులకు రూ.9,85,90,000 అందజేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అరకు నియోజక వర్గంలో 881 మంది, పాడేరు నియోజకవర్గంలో 1126 మంది, రంపచోడవరం నియోజక వర్గంలో 1832 మంది లబ్ధి పొందారని వివరించారు. అందులో నాయీ బ్రాహ్మణులు 202 మంది, రజకులు 301 మంది, ధర్జీలు 3,336 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ ఎఇఓ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



దంత వైద్య శిబిరాన్ని సందర్శిస్తున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

గిరిజనులకు వైద్య సేవలు అందించాలి

ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి రంపచోడవరం

మైదాన ప్రాంతంలో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులు గిరిజన ప్రాంతంలోని ఆదివాసీలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావాలని రంపచోడవరం ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పిలుపునిచ్చారు. స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో జిఎస్ఎల్ వైద్యాధికారులు, జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ విద్యార్థులు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న దంత వైద్య శిబిరాన్ని గురువారం పిఒ సందర్శించారు. వైద్య శిబిరంలో ఏయే దంత సంబంధిత వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులు గిరిజనులకు వివిధ రకాలైన వ్యాధులకు వైద్య సేవలు అందించాలని కోరారు. జిఎస్ఎల్ డెంటల్ ప్రొఫెసర్ హరికృష్ణ రాజు మాట్లాడుతూ ఈనెల 16, 17 తేదీల్లో సుమారు 3500 మందికి ఇంటింటికి వెళ్లి దంత సంబంధిత వ్యాధులున్న వారిని సర్వే ద్వారా గుర్తించడం జరిగిందని తెలిపారు. 18, 19 తేదీల్లో రెండు రోజులపాటు దంత సంబంధిత వ్యాధులు ఉన్న వారిని పండ్లు క్లీన్ చేయడం, రూట్ కెనాల్ చేయడం, పండ్లకు సిమెంటు పెట్టడం తదితర తొమ్మిది రకాలైన వ్యాధులకు ఈ మెడికల్ క్యాంపు ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు 700 మందికి వైద్య పరీక్షలు చేశామన్నారు. జిఎస్ఎల్ రాజానగరం డెంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ ఆధ్వర్యంలో ఈ డెంటల్ మెడికల్ క్యాంప్‌లో జిఎస్ఎల్ డెంటల్ వైద్యులు, డెంటల్ విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడంపై నోటీసు జారీ

గిరిజన చట్టాలు అతిక్రమిస్తే చర్యలు : అధికారులు

ప్రజాశక్తి -ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో ఎంపీడీవో క్వార్టర్స్ సమీపంలో 1/70 చట్టాన్ని అతిక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతుండటంపై పలు పత్రికల్లో కథనాలకు మండల రెవెన్యూ శాఖ అధికారులు స్పందించారు. గిరిజనేతరుడైన వైశ్యరాజు మధుసూదన్‌రావుకు గురువారం రెవెన్యూ శాఖధికారులు నోటీసు జారీ చేశారు. చట్టాలను ఉల్లంఘించినందుకు ఎల్‌టిఆర్ కేసు నమోదు చేస్తామని ఆయనను హెచ్చరించారు. అక్రమ నిర్మాణం జరుగుతున్న స్థలం వద్దకు రెవెన్యూ అధికారులు వెళ్లారు. అక్రమ నిర్మాణం నిలుపదల చేయాలనీ, లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలోనే నిలుపుదల చేసినా, మళ్లీ నిర్మాణం చేపట్టడం గిరిజనుల హక్కుల చట్టాలను కాల రాయడమేనని రెవిన్యూ శాఖ అధికారులు మండిపడ్డారు.గిరిజన చట్టాలను అతిక్రమిస్తే సహించేది లేదని, అక్రమ కట్టడాలను వెంటనే నిలుపుదల తో పాటు, ఇప్పటివరకు కట్టిన కట్టడాన్ని వెంటనే కూల్చివేయాలని హెచ్చరించారు. లేని పక్షాన ఎల్‌టిఆర్ కేసు, సివిల్ క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల ఆర్ఐ వి.రవికుమార్, విఆర్ఓ సిహెచ్.రమేష్ లు గిరిజనేతరుడైన వైశ్య రాజు మధుసూదన్ రావుకు నోటీసును ఇచ్చారు.



కట్టడాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆర్ఎంపిలపై దాడులు సరికాదు

సిపిఎం మండల కార్యదర్శి ఐవి

ప్రజాశక్తి -ఎటపాక

మండలంలో ఆర్ఎంపి వైద్యులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు దాడులు చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ మండల కార్యదర్శి ఐ.వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో నిరుపేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నది ఆర్ఎంపి వైద్యులు మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నా సరైన వైద్య సౌకర్యాలు లేక, మందులు లేక, సిబ్బంది లేక వైద్య సేవలు ప్రజలకు అందడం లేదని, అందుకే నిరుపేదలు ఆర్ఎంపి డాక్టర్లను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. డబ్బులున్నా లేకున్నా పేదలు వైద్య సేవలు పొందుతున్నారని, అర్ధరాత్రి అపరాత్రి అనక ఆర్ఎంపి వైద్యులు పేదలకు వైద్యం అందిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడితే ఆర్ఎంపీల వద్దకు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం ప్రజలకు ఉండదన్నారు. ప్రభుత్వం తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇటువంటి దాడులు చేస్తుందన్నారు. ఆర్ఎంపీ డాక్టర్లను కట్టడి చేసేందుకు, వాళ్లు నిర్వహిస్తున్న వైద్య కేంద్రాలను మూసివేసేందుకు ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖాధికారులు అత్యుత్సాహం చూపడం, పేద ప్రజలను కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించే కుట్ర తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. డబ్బు లేని నిరుపేదలు ప్రభుత్వం ద్వారా వైద్యం అందక, కార్పొరేట్ వైద్యం అందుకోలేక చనిపోవడం తప్ప మరో మార్గం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న ఆర్ఎంపి వైద్యులను వేధించటం మానుకోవాలని హితవుపలికారు. ఎవరైనా ఆర్ఎంపీలు తప్పు చేసి ఉంటే వారి మీద చర్యలు తీసుకోవాలి తప్ప, మొత్తం ఆర్ఎంపిలను తప్పు బట్టి వారి వైద్య కేంద్రాలను మూసేయడం తగదని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలి

-మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: చంద్రబాబు నాయుడుకు మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. డుంబ్రిగుడలోని దేశం పార్టీ మండల అధ్యక్షుడు టి సుబ్బారావు నివాసంలోని గురువారం జరిగిన ఓ కార్యానికి హాజరైన మాజీ మంత్రి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక అక్రమంగా అరెస్టు చేశారని, ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం, టిఎన్‌టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.స్వామి తదితరులు పాల్గొన్నారు.

కారడవిలో నిలిచిన ఆర్టీసీ బస్సు

- రాత్రి సమయంలో డీజిల్ అయిపోయిన వైనం
- చిమ్మచీకటిలో ప్రయాణికుల ఇబ్బందులు
- తరచూ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు



బస్సు నిలిచిపోవడంతో కారడవిలో నిరీక్షిస్తున్న ప్రయాణికులు

ప్రజాశక్తి-సీలేరు

చింతపల్లి- సీలేరు ఘాట్ రోడ్డులో బస్సు ప్రయాణికుల కష్టాలు వర్ణాతీతం. ఆర్టీసీ బస్సుల మరమ్మతులు, టైర్లు ఊడిపోవడం వంటి కారణాల వల్ల ఘాట్ రోడ్డులో ఇప్పటి వరకు పలు సార్లు బస్సు ప్రయాణికులు అవస్థలు పడగా, తాజాగా బుధవారం రాత్రి బస్సుకి డీజిల్ అయిపోవడంతో అది నిలిచిపోయింది. దీంతో చిమ్మచీకటిలో, కారడవిలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

భద్రాచలం నుండి విశాఖపట్నం వెళ్లే నైట్ సర్వీస్ బస్సు బుధవారం రాత్రి 7.30 గంటలకు భద్రాచలంలో బయలుదేరి చింతూరు, మోతుగూడెం, సీలేరు మీదగా విశాఖపట్నం వెళుండగా దారకొండ ఘాట్ రోడ్డు దారాలమ్మ ఆలయం పైన రెండు కిలోమీటర్లు దూరంలో బస్సు అర్ధాంతరంగా నిలిచిపోయింది. బస్సు అకస్మాత్తుగా ఎందుకు ఆగిందో తెలియక ప్రయాణికులు నిద్ర మత్తులో నుంచి ఉలిక్కిపడ్డారు. డ్రైవర్ కూడా బస్సు ఎందుకు ఆగిందో తెలియక ముందు అయోమయానికి గురయ్యాడు. అనంతరం అన్ని పరిశీలించగా డీజిల్ ట్యాంకర్ పరిశీలించి డీజిల్ అయిపోయినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని విశాఖపట్నం డిపో ఆర్టీసీ మేనేజర్‌కి సిబ్బంది సమాచారం అందించారు. వెంటనే అధికారులు స్పందించి సీలేరులో ఉన్న నైట్ హాల్ట్ బస్సులో ప్రయాణికులను తరలించారు.

ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం

ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో రాత్రి సమయంలో, కారడవిలో చిమ్మి చీకట్లో బిక్కుబిక్కుమంటూ సుమారు గంటన్నర పాటు నిరీక్షించవలసిన దుస్థితి నెలకొందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిపోలో బస్సు బయలుదేరే ముందు గమ్యానికి చేరడానికి కావలసిన డీజిల్ ఉందా? లేదా? అని పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడ వల్లే ఇటువంటి సమస్యలు తలెత్తితున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని బస్సు డిపో నుంచి బయలుదేరేముందు బస్సు కండీషన్లో ఉందా? లేదా? డీజిల్ సరిపడా ఉందా? లేదా? పరిశీలించాలని కోరుతున్నారు.



బోరుబావి డ్రిల్లింగ్ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

బోరుబావి నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని రామవరం పంచాయతీ పరిధి చొప్పల్లి గ్రామంలో నూతన చేతి పంపు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ కారం బుచ్చమ్మ చేతులు మీదుగా గురువారం ప్రారంభించారు. ఇందులో పాల్గొన్న ఎంపిపి కారం లక్ష్మి, జెడ్‌పిటిసి వాళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ రామవరం, ములకలపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు నీళ్లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి జెడ్పిటిసి నిధుల నుండి 4 చేతి పంపులు మంజూరు చేసినట్లు చెప్పారు. రామవరం పంచాయతీ పరిధి చొప్పల్లి గ్రామంలో రెండు, కొంపల్లి గ్రామంలో ఒకటి, ములకలపల్లి పంచాయతీ కొత్తపేట గ్రామంలో ఒకటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాగునీరుకి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు సత్యనారాయణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, వ్యవసాయ అధికారి, బూత్ కన్వీనర్ ఆకోజు రంగాచారి, బోదే బోయిన సురేష్ బాబు, ఆదమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చింతపల్లి: మండలంలోని మారుమూల పంచాయతీ అంజలి శనివారం పంచాయతీ ప్రధాన రహదారికి రెండు కోట్ల రూపాయలు మంజూరు కావడంతో నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం అయ్యాయి. దీంతో, ఆ పంచాయతీలోని గ్రామాల ప్రజలకు మరికొద్ది మాసాల్లోనే రహదారి కష్టాలు తీరనున్నాయి. వర్షాల సమయంలో ఈ రహదారి పంట పొలాలను తలపించే విధంగా ఉండేది. శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి, కలెక్టర్ సుమిత్ కుమార్‌ల ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు రహదారి నిర్మాణ పనులకు అంకురార్పణ కలిగింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ రహదారికి బీటీ, సిమెంటు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ శాఖ డిఈ జి.నరేన్ కుమార్, జేఈ కే.బాలకిషోర్‌లు బుధవారం రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.

జిమాడుగుల: మండలంలో కె.కోడాపల్లి పంచాయితీ కవలపూలు గ్రామంలో రూ. 8లక్షలతో సీసీ రోడ్డు పనులను గురువారం స్థానిక సర్పంచ్ మాతే చిలకమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయా గ్రామాలకు ఎన్నో సంవత్సరాల నుండి రహదారి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సిసి రోడ్ నిర్మాణ పనులు పూర్తయితే వారి ఇబ్బందులు తొలగినట్టే అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వంతాల లింగమ్మ, వైఎస్సార్ సీనియర్ నాయకులు ఉల్లి కామేశ్వరరావు, మాతే వెంకట రమణ, వార్డు మెంబర్లు కె.తిరుపతి, బోయిన సింహాచలం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



చింతపల్లిలో పనులను పరిశీలిస్తున్న అధికారులు



పనులు ప్రారంభిస్తున్న నేతలు

ఆర్గానిక్ మార్ట్‌ను సందర్శించిన నాబార్డు ఎజిఎం

ప్రజాశక్తి- విఆర్.పురం

మండలంలోని రేఖపల్లిలో గల పాపికొండ రైతు ఉత్పత్తిదారుల సంఘం వారు నిర్వహిస్తున్న రూరల్ ఆర్గానిక్ మార్ట్‌ను నాబార్డు ఎజిఎం వైఎస్.నాయుడు గురువారం సందర్శించారు. షాపులోని ఉత్పత్తుల అమ్మకాలను సభ్యులను అడిగి తెలుకున్నారు. మొబైల్ వెహికల్ ఉంటే ఆర్గానిక్ ఉత్పత్తులను వారాంతపు సంతలు, పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లి పర్యాటకులకు, ప్రజలకు అమ్మకాలు చేయొచ్చని ఎఎస్‌డిఎస్, రూరల్ మార్ట్ వ్యవస్థాపక డైరెక్టర్ వి గాంధీబాబు నాబార్డు ఎజిఎం దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ఛత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చింతూరులో ప్రతి బుధవారం జరిగే సంతలో ఆర్గానిక్ కూరగాయలు, ఆర్గానిక్ ఇతర ఉత్పత్తులు అమ్మడం జరుతుందని, అయితే మహిళా రైతులకు వర్షాకాలంలో షెడ్‌లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్కడ షెడ్లు నిర్మాణం చేస్తే అమ్మకాలు పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేమేజర్ రాజ్ కుమార్, కో-ఆర్డినేటర్ టిఎస్ఎస్.సుబ్రహ్మణ్యం, రూరల్ మార్ట్ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్గానిక్ మార్ట్‌ను పరిశీలిస్తున్న నాబార్డు ఎజిఎం నాయుడు తదితరులు

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-కొయ్యూరు : సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజూ చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని మాజీ సర్పంచ్, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలాపు సూరిబాబు అన్నారు. గదబపాలెం గ్రామంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి చేతులు కడుక్కొని, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.



చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న మాజీ సర్పంచ్ సూరిబాబు



సంతలో పేరుకు పోయిన చెత్తా చెదారం

చెత్తను తొలగించరూ...

ప్రజాశక్తి -పెదబయలురూరల్:మండల కేంద్రానికి నడిబొడ్డున వారపు సంత చెత్తా చెదారంతో దుర్గంధంగా మారింది. సోమవారం జరిగే ఈ సంతకు ఆంధ్ర ఒడిస్సా నుంచి వ్యాపారులు వస్తుంటారు. పాడైపోయిన టమాటా, కూర గాయలను సంతలో వదిలేస్తున్నారు. దీంతో చెత్తా చెదారం పేరుకు పోతోంది. చుట్టుపక్కల ఉన్న గిరిజనులు తీవ్ర అవస్ధలు పడుతున్నారు. ఈ విషయాన్ని వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. పంచాయతీ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలన్నారు.

ఈ ప్రజా సమస్య పై స్ధానిక పంచాయతీ విస్తరణ అధికారి నర్సింగరావుకు అడగగా డంపింగ్ యార్డ్‌కు బొడ్డ వీధి గ్రామంలో సుమారుగా 15 సెంట్లు స్థలం తహసిల్దార్ మంజూరు చేశారన్నారు. ట్రాక్టర్‌తో. చెత్త వేయగా గ్రామస్తులు అభ్యంతరం తెలపడంతో సంతలోనే చెత్త ఉందన్నారు.

సర్పంచ్ మాధవరావుని వివరణ అడగగా తడి చెత్త కావడంతో కాల్చ లేకపోతున్నామన్నారు. చెత్త ఆరిన వెంటనే పంచాయతీ వర్కర్లతో కాల్చి వేస్తామని సర్పంచ్ తెలిపారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

పేదలకు అండగా పోరాటం

ప్రజాశక్తి-చింతపల్లి: వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ ఎర్ర బంధ గ్రామంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. సిపిఐ నాయకుడు సీదరి రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ, మన్య ప్రాంతంలో వామపక్ష పార్టీల వల్లే అనేక గ్రామాలు ఏర్పడ్డాయన్నారు. బూర్జువా పార్టీల పై పోరాడి సుమారు 40 వేల ఎకరాల భూమిని సేకరించి ఈ ప్రాంతంలో కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాలకు పంచి పెట్టామన్నారు. అనంతరం మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సీదరి రమణమూర్తి, గెమ్మెల లక్ష్మయ్య లతోపాటు బురిటి సత్యనారాయణ, మఠం రామన్న, సెగ్గే రమణమ్మ, గెమ్మెల కుజ్జన్న, గెమ్మెల బాలన్న, అరిగల అప్పలనాయుడు, వంతల నూకరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, కొర్ర గోపాలరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

భూముల మ్యుటేషన్ వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: భూముల మ్యుటేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో భూముల రీ సర్వే, ఓటరు జాబితా తయారీ, డీ ఫారం పట్టాల పంపిణీ, పి. ఎం.కిసాన్, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం పంపిణీ పై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఆర్ ఓలు, సర్వేయర్ల బృందంగా పని చేసి భూముల రీ సర్వే సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారం 8 రికార్డుల పరిశీలన, 9(2) నోటీసుల పరిశీలన పక్కాగా చేయాలని సూచించారు. జనన, మరణాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలో 33 వేల మంది పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు లేవని అన్నారు. ఇప్పటికే మంజూరు చేసిన జనన ధృవీకరణ పత్రాల పంపిణీ ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. 600 మ్యుటేషన్లు పెండింగ్ ఉన్నాయని మ్యుటేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు.ఎన్నికలకు సంబంధించిన ఫారం 6,7,8 దస్త్రాలను పకడ్బందీగా తయారు చేసి నిర్వహించాలన్నారు. మృతి చెందిన ఓటర్ల వివరాలు నమోదులో లోపాలు ఉండకూడదని అన్నారు. ఎన్నికల పరిశీలకులు వచ్చినపుడు పక్కాగా వివరాలను చూపించవలసి ఉంటుందన్నారు. ఇ -క్రాప్ బుకింగ్ శత శాతం పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలలో 96 శాతం ఇ క్రాప్ బుకింగ్ చేసారని, రెవెన్యూ అధికారులు, వ్యవసాయాధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. అడ్డతీగల, హుకుంపేట, అనంతగిరి, అరుకు వ్యాలీ, ముంచింగ్‌పుట్టు తహశీల్దారులు, వ్యవసాయా ధికారులు ఇ క్రాప్ బుకింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ రైతుకు పిఎం కిసాన్ అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రతీ నెలా సకాలంలో నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని చెప్పారు. నిత్యావసర సరకులు పంపిణీలో జాప్యం చేయకుండా రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ వి. అభిషేక్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బిఎస్ నంద్, 22 మండలాల తహశీల్దారులు, సర్వే అధికారులు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

గిరిజనుల వైద్యానికి ప్రాధాన్యత

ఉమ్మడి జిల్లాల జెడ్‌పి చైర్‌పర్సన్ సుభద్ర



సికారిలో నిర్వహించిన జగనన్న సురక్షలో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ సుభద్ర

ప్రజాశక్తి-పెదబయలు :అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ స్వగ్రామం సీకారి గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల జడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ మరో వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. అనంతరం ఛైర్పర్సన్ సుభద్రమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి ఆదివాసీల వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గ్రామాల్లోనే ప్రభుత్వ వైద్యాధికారులు సేవలు అందిస్తున్నారన్నారు. తీవ్ర మైన వ్యాధులు ఉంటే కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్య సేవలు ప్రభుత్వం అందిస్తుందన్నారు

గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఆదివాసీ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ ఎల్ పూర్ణయ్య, ఎంపీపీ బోండా వరహాలమ్మ, సర్పంచ్ గుళ్లేలా కృష్ణారావు, వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లంగి ఉమామహేష్, జడ్పీటీసీ కూడా బొంజుబాబు, ఎంపీటీసీ వంతల ఆనందరావు, వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు, కన్వీనర్ కొర్ర కనకరాజు పాల్గొన్నారు

ఆరోగ్య సురక్షను వినియోగిచుకోవాలి

ప్రజాశక్తి- అనంతగిరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని మారుమూల జీనబాడు పంచాయతీ గ్రామంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీపీ శెట్టి. నీలవేణి హాజరై రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అంగన్వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సలగు మాధవి, ఎంపిటిసి వెంకటలక్ష్మి, వైద్యులు వెంకటేష్, భార్గవి, సెక్రటరీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు దేవులపల్లి అమర్ పర్యటన

ప్రజాశక్తి-పాడేరు:ఈనెల 20, 21 తేదీలలో జాతీయ మీడియా, అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారు దేవులపల్లి అమర్ అరకులో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు అరకు చేరుకుంటారని, స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రామలో పాల్గొని రాత్రి బస చేస్తారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం స్థానిక కార్యక్రమాలలో పాల్గొని మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారని వివరించారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి -అనంతగిరి:పాము కాటు కి గురై మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది అనంతగిరి మండలం బొర్రా పంచాయితీ కరకవలస గ్రామానికి చెందిన కిల్లో బాలరాజు (9) ఇంట్లో నిద్రిస్తుండగా బుధవారం పాము కాటేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. అరకు వేలి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కెజిహెచ్‌కు అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యలో మతి చెందాడు. సిపిఎం నాయకులు కిల్లో బుజ్జిబాబు కుటుంబసభ్యులను పరామ ర్శించారు.

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రయాణికుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి దసరా పండుగ సందర్భంగా విశాఖపట్నం-కర్నూలు-విశాఖపట్నం, హైదరాబాద్-కటక్-హైదరాబాద్, సికింద్రాబాద్-సంత్రగచ్చి-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడపాలని రైల్వే నిర్ణయించింది.

08585 విశాఖపట్నం-కర్నూలు సిటీ ప్రత్యేక రైలు ఈ నెల 24 నుంచి నవంబర్ 14వ తేదీ వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 17.35 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 13.25 గంటలకు కర్నూలు సిటీకి చేరుకుంటుంది. 08586 కర్నూలు సిటీ-విశాఖపట్నం ప్రత్యేక రైలు ఈ నెల 25 నుంచి నవంబర్ 15వ తేదీ వరకు ప్రతి బుధవారమూ మధ్యాహ్నం 15.30 గంటలకు కర్నూలు సిటీలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లె, మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల్ మీదుగా ప్రయాణిస్తాయి.

07165 హైదరాబాద్-కటక్ ప్రత్యేక రైలు ఈ నెల 24 రాత్రి 20.10 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు 9.05 గంటలకు దువ్వాడ, అదేరోజు సాయంత్రం 17.45 గంటలకు కటక్ చేరుకుంటుంది. 07166 కటక్-హైదరాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 25వ తేదీ రాత్రి 23:30 గంటలకు కటక్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.35 గంటలకు దువ్వాడ, రాత్రి 21.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్ళు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, ఖుర్దారోడ్డు, భువనేశ్వర్ మధ్య నడుస్తాయి.

07645 సికింద్రాబాద్ - సంత్రాగచ్చి ప్రత్యేక రైలు ఈ నెల 20వ తేదీ ఉదయం 8.40 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి రాత్రి 19.40 గంటలకు దువ్వాడ, మరుసటి రోజు ఉదయం 10.40 గంటలకు సంత్రాగచ్చి చేరుకుంటుంది. 07646 సంత్రాగచ్చి - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 21న మధ్యాహ్నం12:20 గంటలకు సంత్రాగచ్చిలో బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుఝామున 2.03 గంటలకు దువ్వాడ, అదేరోజు మధ్యాహ్నం 15.00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, గుంటూరు, విజయవాడ, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రాఖ్‌రాగ్‌డ్రాగ్, భువనేశ్వర్, భద్రాగ్ మధ్య నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి కోరారు.

అసువులు బాసిన పాలస్తీనియన్లకు నివాళి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : యుద్ధ నియమాలు ఉల్లంఘించి అమెరికా దన్నుతో ఇజ్రాయిల్ సాగిస్తున్న మరణకాండలో అసువులు బాసిన పాలస్తీనియన్లకు పౌర, ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యాన గురువారం ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని గురజాడ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. సామ్రాజ్యవాద ప్రేరేపిత యుద్ధాలు వద్దు, ప్రపంచ శాంతి కావాలని, పాలస్తీనా జాతి విమోచన పోరాటాలు వర్ధిల్లాలని నినాదాలు చేశారు. యుఎన్‌ఒ తీర్మానాన్ని కాదని పాలస్తీనాపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. అమెరికా దన్నుతో పాలస్తీనాపై అనాదిగా ఇజ్రాయిల్ దమనకాండను కొనసాగిస్తోందని పేర్కొన్నారు. తాగునీరు, మందులు, నిత్యావసర వస్తువులు పాలస్తీనాకు సరఫరా కానీయకుండా అడ్డుకోవడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర ప్రజా సంఘాల నేతలు జెవి.సత్యనారాయణమూర్తి, ఎం.పైడిరాజు, ఎ.విమల, టి.శ్రీరామమూర్తి, విఎస్.కృష్ణ, ఎం.లక్ష్మి, వేమన శ్రీనివాస్, పి.చంద్రశేఖర్, బేగం, దేవుడమ్మ, రాధ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నేత గంగులయ్య

ప్రజాశక్తి -కొయ్యూరు : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని జనసేన పార్టీ నాయకులు పంపురి గంగులయ్య ఆరోపించారు. మండలంలోని దొడ్డవరం జంక్షన్ నుంచి, ఎండిఓ ఆఫీస్ సెంటర్ వరకు జనసేన కార్యకర్తలు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ సీఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గూడెం లక్ష్మణ్, సాగిన. బుజ్జిబాబు, పీటా సుధీర్ బాబు, చిలక నాగార్జున, నివాస్, దుచ్చురి, రమేష్, పొట్టిక రాంప్రసాద్, కూడా దేవుడు పురా రాజేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ క్యాంపస్‌గా ఎయు

-విద్యార్థుల భాగస్వామ్యంతో స్వచ్ఛతా హీ సేవ



ఎయులో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్యులు, విద్యార్థులు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : పరిశుభ్ర క్యాంపస్‌గా ఎయును తీర్చిదిద్దాలని, దీనిలో విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో కీలకమని వర్సిటీ విద్య విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్‌రాజు అన్నారు. గురువారం ఎయు విద్య విభాగంలో ప్రధాని మోడీ పిలుపును స్వాగతిస్తూ స్వచ్ఛతా హిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని పరిసరాలను విద్యార్థులు, ఆచార్యులు స్వయంగా శుభ్రం చేశారు. వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యానికి అనుగుణంగా ఎయులో పరిశుభ్రతా పనులు చేపట్టామన్నారు.కార్యక్రమంలో డాక్టర్ నాగరాజ కుమారి, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణితంలో చిట్కాలు

ప్రజాశక్తి -తగరపువలస: చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జివిఎంసి రాయిపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు గురువారం గణితంలో మెలుకువలు నేర్పారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు గంటాన మోహనరావు, ప్రధాన కార్యదర్శి రేఖ అప్పారావు, ఎస్.పైడిరాజు పాల్గొన్నారు. అనంతరం గణితం ఉపాధ్యాయులు శ్రీనివాసరావును సత్కరించారు

నకిలీ సర్టిఫికెట్లు, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో పాల్గొన్న ఆదివాసీ నేతలు, యువత

ప్రజాశక్తి-మారేడుమిల్లి : ఆదివాసీ ప్రాంతంలో నకిలీ సర్టిఫికెట్లు, గిరిజ నేతరులు కట్టే అక్రమ కట్టడాలను గుర్తించి అధికారులు స్వయంగా సుమోటోగా కేసులు నమోదు చేయాలని ఆదివాసీ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎటువంటి రికార్డు లేకపోయినా అధికారులకు వేలకు వేలు, లక్షలకు లక్షలు చేతులు తడిపితే వెంటనే నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరుగుతుందని, దీనివల్ల నిజమైన ఆదివాసీ యువత తీవ్రంగా నష్ట పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతిగా, నిజాయితీగా ఆదివాసీ హక్కులు, చట్టాలు, ఉనికి, మనుగడ, అస్తిత్వం కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఆదివాసీ సంఘాలపై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని హితవుపలికారు. ఆదివాసీ సంఘాలపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు మడకం ప్రసాద్ దొర, కోసు అచ్చిబాబు, చవలం శుభ కృష్ణ, కర్రి సన్యాసి రెడ్డి, కత్తుల రమణా రెడ్డి, కానెం విజయ లక్ష్మి, తెల్లం శేఖర్, కారం రామన్న దొర, పొడియం శ్రీనుబాబు, బలిజ చిన్నారెడ్డి, పి.భూపతి కె.సన్యాసి రెడ్డి, జానకి రెడ్డి పాల్గొన్నారు.

పలుచోట్ల 'బాబుతో నేను'



గుర్రంపేటలో 'బాబుతో నేను'లో టిడిపి నేతలు

ప్రజాశక్తి- విఆర్.పురం: మండలంలోని పెద్దమట్టపల్లి పంచాయితీ పరిధి గుర్రంపేట గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని టిడిపి నాయకులు గురువారం నిర్వహించారు. గ్రామ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ అవినీతిపై జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వల్లే చంద్రబాబుపై రాజకీయ కక్షతో అక్రమంగా కేసులు బనాయించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, యూనిట్ ఇన్చార్జ్ కారం సిరమయ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

కొయ్యూరు : చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా మండలంలోని రావణాపల్లి పంచాయతీలో టిడిపి నాయకులు ఎంవివి.ప్రసాద్ ఆధ్వర్యాన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. బాబు కోసం నేను సైతం రచ్చబండ కరపత్రాలు పంపిణీ చేశారు. యువకులు, గ్రామస్తులు, మహిళలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిశెట్టి చిరంజీవి, కాకురు చంద్రరావు, సర్పంచ్ కాకురు లక్ష్మి, పల్లి కృష్ణంనాయుడు, మంట ప్రసాద్, రుతల శివప్రసాద్, మంట వెంకటేశ్వర్లు, సురల్ల రత్నం, సురాల సోమరాజు, పాడి రాజబాబు, వెంకటేశ్వర్లు, సపి వెంకటరమణ, పాడి లావరాజు, జనసేన సిద్దు పాల్గొన్నారు.



రావణాపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

విద్యుత్ ఛార్జీల పెంపుపై మరో ఉద్యమం



గంగవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఐ నేతలు

ప్రజాశక్తి -గాజువాక :పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించేలా మరో ఉద్యమం చేపడతామని సిపిఐ నేతలు హెచ్చరించారు. గురువారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు గంగవరం గ్రామంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సిపిఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సంస్కరణలను తుచ తప్పకుండా పాటిస్తూ, రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను ఇష్టానుసారంగా పెంచేస్తూ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తామన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదంటూ హామీనిచ్చిన ముఖ్యమంత్రి గడచిన నాలుగున్నరేళ్ల ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి వినియోగదారులపై వేల కోట్ల భారం వేశారన్నారు. ఇదిచాలదన్నట్లు ఎపుడో పదేళ్ల క్రితం వాడిన కరెంట్‌కు ఇపుడు ట్రూఅప్, సర్దుబాటు, ఇంధన సర్‌ఛార్జీలంటూ ప్రతినెలా బిల్లులపై అదనపు ఛార్జీలను వేసి వసూలు చేయడం దుర్మార్గమన్నారు. సామాన్య వినియోగ దారులే కాకుండా చిరు వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలపై మోయలేని విద్యుత్ ఛార్జీల భారం వేసిన వైసిపి ప్రభుత్వం వెంటనే తాను చేసిన తప్పును తెలుసుకుని, కరెంట్ ఛార్జీల పెంపును ఉపసంహరించు కోవాలని, లేకుంటే ఆందోళన తీవ్రతరం చేయడంతోపాటు రానున్న ఎన్నికల్లో సిఎం జగన్‌కు తగిన గుణపాఠం చెప్పేలా ప్రజలను సమాయత్తం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు పల్లేటిపోలయ్య, పి.దుర్గారావు, కె.పోతన్న, సోమేష్ , మాధవరావు, వై. నందన్న పాల్గొన్నారు.

క్రీడాకారులకు రవాణా సౌకర్యం



ఎంపీ మాధవితో మాట్లాడుతున్న డిఇఒ ఇతర అధికారులు

ప్రజాశక్తి-కొయ్యూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు రవాణా సౌకర్యం కల్పిస్తామని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి గౌరీ శంకర్ గురువారం ఎంపీ మాధవిని కలిసి క్రీడాకారులకు రవాణా సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు జరుగుతాయని, అండర్ 14 విభాగంలో వాలీబాల్, మార్షల్ ఆర్ట్స్ పోటీలు జరుగుతాయని, ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు రవాణా సదుపాయం కల్పించాలని డిఇఒ కోరారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలకు వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జెఎసి నేతలు

ప్రజాశక్తి -కొయ్యూరు : మండలంలోని శింగవరం గ్రామంలో ఉన్న ఐటీడీఏకు సంబంధించిన స్థలంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ జేఏసీ నాయకులు ఉల్లి సూరిబాబు, కొర్రు బాబూరావు, కాకురు చిన్నారావు గురువారం మండల తహసీల్దారు తిరుమలరావును కలిసి వినతిపత్రం అందజేశారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా లక్ష్మి, ఎం.గణ అనే ఇద్దరు గిరిజనేతరులు సర్వే నెంబరు 41/1లో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మిస్తున్నారని ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొప్పు రమేష్, వాణి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారి సారె ఊరేగింపు



సారె ఊరేగింపులోప్రజలు

ప్రజాశక్తి-కొయ్యూరు :దేవీ నవరాత్రుల సందర్భంగా కొయ్యూరులో కనకదుర్గ అమ్మవారి సారె ఊరేగింపు కోలాటాల మధ్య గురువారం సాగింది. భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు, సారె సమర్పించారు. ఎంవీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనిశెట్టి చిరంజీవి, మేడిపోయిన చిన్న, మకడ్ బాలరాజు, సర్పంచ్ మాకాడ లక్ష్మి, మాజీ సర్పంచ్ మాకాడ సరస్వతి, మాజీ ఎంపిటిసి గాలి రాజు అశోక్, మట్టపత్రి రాజు నాగేశ్వరావు, శివ వీరయ్య దొర మహిళలు పాల్గొన్నారు.